# 373

"సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము" 1 కొరింథీ 1:23

పల్లవి: అదిగో కల్వరిలో - యేసు రక్షకుడే
దీనుడై వ్రేలాడు చున్నాడే

1. మహిమ ఘనతను మరచి వదిలెనే
కఠిన సిలువనే కోరుకొన్నాడే
మాయ జగత్తులో నాశనమొందక
కౌగలించెను కల్వరిలో ప్రేమన్ ॥అదిగో॥

2. సురూపమైన - సొగసైనలేదు
నన్ను రక్షించ వికారుండాయెను
పలునిందలన్ - భరించెను
పదివేలలో నతి కాంక్షణీయుడే ॥అదిగో॥

3. ముండ్ల మకుటం - శోభిత వస్త్రమే
పాద హస్తములలో - చీలలు కలవు
రక్త డాగులతో వ్రేలాడెను
మరణ దాసుల - విమోచించెన్ ॥అదిగో॥

4. యేసుని త్యాగం నా యాశ్రయమే
గొప్ప సంతోషం ప్రియుని రాజ్యం
పాద జాడలలో నడుచుటయే
నా జీవితమందలి ఆనందం ॥అదిగో॥

5. సిలువ దృశ్యమును - చూచి నే
ఉజ్జీవముతో - సేవ చేయుదునే
నిరీక్షణతో - జీవించెదనే
నన్ను చేర్చుకొను - యేసు రాజ్యములో॥అదిగో